---

అరెరెరె ఏ మది పరిగెడుతోంది నా మది తెలియని హాయిది అలజడి రేపుతున్నది

తనువంతా పులకిస్తున్నది చిగురాకై వణికిస్తున్నది నేనంటే నువ్వంటున్నదీ మనస్సు ఎందుకో మరీ

నీలాగే నాకూ ఉన్నదీ ఏదేదో అయిపోతున్నదీ

నా ప్రాణం నువ్వంటున్నదీ మనస్సే ఎందుకే ప్రియా మరీ మరీ || అరెరెరె ||

లేతపెదవుల తీపి తడి మొదటి ముద్దుకు ఉలిక్కిపడి మేలుకున్నదీ

ఎడమవైపున గుండె సడి ఎదురుగా నీ పిలుపు విని వెల్లువైనది

తొలి వెన్నెలంటే తెలిపిందీ నీ జతలో చెలిమి

తొలి వేకువంటే తెలిసిందీ నీ చేయి తడిమి || అరెరెరె ||

కనులు చూసిన తొలి వరము కలలు కోరిన కలవరము నిన్న లేదిదీ

చిలిపి సిగ్గులు పరిచయము కొంటె నవ్వుల పరిమళము మత్తుగున్నది

మన మధ్య వాలి చిరుగాలి నలిగిందే పాపం.

పరువాల లాల చెలరేగి చిరిగిందే దూరం || అరెరెరె ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy